
# నవభూమి

## జిల్లా అనుబంధం

29 సెప్టెంబర్,2024 ఆదివారం పేజీలు:10

www.epaper.navabhoomi.in

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

# చర్యలు చేపట్టాలి

◆ గార్ల మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన



**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 28:** ప్రభుత్వ ఆసుపత్రులు, సబ్ సెంటర్ల పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య, ఆరోగ్య సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వైద్య సిబ్బంది ని ఆదేశించారు. గార్ల మండలం లో శనివారం ఆకస్మిక పర్యటన నిర్వహించారు. మండలం పరిధిలోని గుంపెళ్ళ గూడెం లోని అంగన్వాడీ కేంద్రం, అక్కడే నిర్వాహణ జరుగుతున్న హెల్త్ క్యాంపు పరిశీలించడం తో పాటు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా పరిషత్ హైస్కూల్, ఎస్సీ బాలికల వసతి గృహం, మండల ప్రజా పరిషత్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, పల్లె దవాఖాన,ముల్కనూరు జిల్లా పరిషత్ హైస్కూళ్ళలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ శాఖల అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు షెడ్యూల్ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి మందులు అందించడం పాటు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు వారికి వివరించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య అందించడం, మధ్యాహ్న భోజనం, తాగునీటి సరఫరాలో నాణ్యత పాటించాలని,విద్యుత్ అంతరాయం కలగకుండా ఉపాధ్యాయులు పరిశీలన జరిపారని సూచించారు. మన ఊరు – మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని రోగుల వార్డులు పరిశీలించి వార్డులు, మల మూత్ర శాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పక్క ప్రణాళిక తో పనులు చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వాహణ, పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారాలుగా నియమిస్తామని, వారు నిత్యం పర్యవేక్షణ జరిపడంతో లోటు పాట్లు గుర్తించి వారు అందించే సూచనలు, సలహాలు పాటించాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట పలు ప్రభుత్వ శాఖల జిల్లా, మండల అధికారులున్నారు. అనంతరం విద్యార్థులకు గార్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించే మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు.

## ఖమ్మం జిల్లాలో పంచాయతీ

# ఓటర్లు.. 8,52,879

**ఖమ్మం–నవభూమిబ్యూరో:** జిల్లాలోని 20 మండల పరిషత్‌ల పరిధిలో 589 గ్రామ పంచాయతీలు, 5,398 వార్డుల్లో శనివారం ఓటర్ల తుది జాబితాలను అధికారులు ప్రకటించారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ మేరకు గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా తుది జాబితాలను వెల్లడించగా 8,52,879 మంది ఓటర్లు నమోదయ్యారు. వీరిలో మహిళలు 4,39,808, పురుషులు 4,13,048 థర్డ్ జెండర్స్ 23 మంది ఉన్నారు.

ఖమ్మం రూరల్ మండలంలో అత్యధికంగా 78,554, వైరా మండలంలో అత్యల్పంగా 26,915 మంది ఓటర్లున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలను ఈనెల 13 తేదీన వెల్లడించారు. వాటిపై ఎంపీడీఓలకు 922 అభ్యంతరాలు అందగా.. అన్నింటినీ పరిష్కరించి తాజాగా తుది జాబితాను వెల్లడించారు.



ఫైల్

### రైతు వివరాలు సేకరిస్తున్న

# వ్యవసాయ అధికారులు

◆ రైతు రుణమాఫీ కోసం శ్రమిస్తున్న వ్యవసాయ అధికారులు

◆ 90% రైతు రుణమాఫీ ఆన్లైన్ పూర్తి

◆ అంకితభావంతో పనిచేస్తున్న ఏఈఓలు

**చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 28:** రైతు రుణమాఫీ కోసం కుటుంబ సభ్యుల నమోదు ప్రక్రియను మండల వ్యవసాయ వ్యవసాయ అధికారి నాగయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు 90% ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా 1500 మంది రైతులకు రేషన్ కార్డు లేని కారణంగా రెండు లక్షల రుణమాఫీ కానీ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా రేషన్ కార్డు లేని రైతుల వివరాలను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేయించే ప్రక్రియలో బాగా మండల వ్యవసాయ అధికారులు పనిచేస్తూ రైతు సేవలో నిమగ్నమైనారు. ఇప్పటివరకు 90% పైగా రైతులను ప్రత్యేకియాలో నమోదు చేశారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి రైతుల వివరాలను సేకరించి నమోదు చేయడంతో పాటు మండల కేంద్రంలో నాలుగు రోజులుగా నమోదు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. కుటుంబ సభ్యుల వివరాలు ఇంకా నమోదు చేయించుకొని రైతులకు ఫోన్ చేసి నమోదు చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారి నాగయ్య ఆధ్వర్యంలో ఏఈఓ లు రాము, నవీన్, సుప్రజ, తేజ, అయేషా, కార్తీక్ లు నమోదు ప్రక్రియలో శక్తివంతంగా లేకుండా పనిచేస్తున్నారు. వ్యవసాయ విస్తరణ అధికారుల పనితీరు పట్ల మండల రైతాంగం వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా డిప్యూటీ సీఎం రాష్ట్ర ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మున్నేరు వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతుల వివరాలను వారం రోజుల్లోనే నివేదిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేశారు. మున్నేరు వరద కారణంగా ముంపుకు గురైన పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సుమారు 1500 ఎకరాలు ముంపు గురైనట్లు వరి, పెసర పంటలు నీట మునిగి నష్టం వాటిందని వేదికలు సిద్ధం చేశారు. ఇటు రైతు రుణమాఫీ కోసం ప్రత్యేక యాప్ లో నమోదు కార్యక్రమం అటు పంట నష్ట రైతుల జాబితాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా పనిచేశారని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ కోసం కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయించుకుని రైతులు వెంటనే తమను సంప్రదించి నిర్ధారణ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగయ్య రైతులను కోరారు చింతకాని మండల కేంద్రంలో నమోదు కార్యక్రమం 100% పూర్తయినంతవరకు కొనసాగుతుందని రైతులు విధిగా తమ వివరాల తో పాటు నమోదు శిబిరానికి రావాలన్నారు.




# మండల విద్యాశాఖ అధికారికి ఘన సన్మానం



**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 28:** మండల విద్యాశాఖ అధికారిగా ఇటీవల పదోన్నతి పొందిన దామాల పుల్లయ్య ని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎఫర్ట్ సంస్థ తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ..... తన పరిమితులకు అనుగుణంగా మండలంలో ఉన్న పిల్లల యొక్క హక్కులకు భంగం కలగకుండా చేపట్టే కార్యక్రమాలన్నింటికీ తమ శాఖ తరపున ఖచ్చితంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ.... తమ సంస్థ మండలంలో పనిచేస్తున్న రోజుల నుంచి విద్యాశాఖ తరపు నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఇప్పుడు మండల విద్యాశాఖ అధికారిగా పదోన్నతి పొందిన పుల్లయ్య ఆధ్వర్యంలో బోనకల్ మండలం బాలల స్నేహపూర్వక మండలంగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్లు కరుణ, అరుణ, నరసమ్మ, గురువమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల నేత అమరజీవి యాస కొండల్ రావు

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో యాస వర్ధంతి వేడుకలు



**జూలురుపాడు,సెప్టెంబర్ 28 (నవభూమి)** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) మాజీ మండల కార్యదర్శి గుండే పూడి మాజీ ఎంపీటీసీ యాసా కొండలరావు మూడవ వర్ధంతి ని శని వారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన స్మారక స్థూపానికి పార్టీ సీనియర్ నాయకులు బొల్లు లక్ష్మయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండాను మండల కార్యదర్శి యాసా నరేష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులు వల్ల మల్ల చందర్ రావు అధ్యక్షతన జరిగిన సభలో నరేష్ మాట్లాడుతూ మండలం లో పార్టీ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేశారని రైతులు,కూలీలు,మహిళలు,పీడిత ప్రజల పక్షాన వారి గొంతుకై నినదించి సమరశీల పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు.అనేక సమస్యల పరిష్కారం కోసం సి పి ఎం పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య మార్గదర్శనం లో స్వర్గీయ గుగులోత్ ధర్మ,చావా సత్యం లతో కలిసి పనిచేసారని గుర్తుచేసుకున్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కూలీల వేతనాల కోసం,రైతులకు గిట్టబాటు ధరల కోసం అదేవిదంగా మండలం లో ప్రయివేటు పత్తి వ్యాపారుల దందా కు వ్యతిరేకంగా వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు కోసం అనేక పోరాటాలు నిర్వహించిన ధన్యజీవి అని కొనియాడారు.పేదల సంక్షేమం కోసం పాటుపడటమే అయకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఎర్ర జెండా వున్నంత కాలం యాస కొండల్ రావు సేవలు చిరస్మరణీయమని కీర్తించారు.ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి,భానోత్ మధు,గడిదేశీ కనకరత్నం,ఇల్లంగి సీతారాములు, దానయ్య,బోడ అభిమిత్ర,ఇస్లావత్ భద్రు,పి పవన్,వేముల రాజు తదితరులు పాల్గొన్నారు.



# వైద్యురాలి నిర్లక్ష్యం

# బాలింత మృతి

- ◆ మృతురాలి బంధువులు ఆందోళన
- ◆ రాజకీయ నేతల జోక్యంతో రాజి
- ◆ ఇటీవల కాలంలో మూడో మరణం
- ◆ కేసు నమోదు చేయని పోలీసులు



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 29 :** వైద్యురాలి నిర్లక్ష్యంతో బాలింత మృతి చెందిన సంఘటన సత్తుపల్లిలో శుక్రవారం రాత్రి వెలుగు చూసింది. కేసు పూర్వపరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాచారం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శ్రావణి (21) నిండు గర్భిణీ. నెలలు నిండటంతో కాన్పు కోసం స్థానిక చందమామ ఆసుపత్రిలో చేరింది. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత గురువారం రాత్రి శ్రావణి కి వైద్యురాలు సిజేరియన్ ఆపరేషన్ చేయడంతో ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఆపరేషన్ చేసిన సమయం నుంచి రక్తస్రావం జరుగుతోంది. విషయం గ్రహించిన నైపుణ్యం లేని ఆ వైద్యురాలు బాలింతను గురువారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఖమ్మం ఆసుపత్రికి రిఫర్ చేశారు.అపస్మారక స్థితిలో ఉన్న శ్రావణిని ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చగా ప్రాథమిక చికిత్స చేశారు. అక్కడ కూడా పరిస్థితి విషమంగా ఉండటంతో శుక్రవారం ఉదయం హైదరాబాద్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో శ్రావణి మృతి చెందింది. శుక్రవారం రాత్రి సమయంలో శ్రావణి మృతదేహాన్ని చందమామ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అప్పటికే బంధువులు భారీ సంఖ్యలో చేరటంతో పట్టణ సిఐ టి కిరణ్ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు. ఆందోళన వ్యక్తం చేస్తున్న బంధువులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయన తగు ఏర్పాటు చేశారు. పట్టణంలో ఉన్న ప్రముఖ వైద్యులు, రాజకీయ నాయకులు మృతురాలి బంధువులతో చర్చలు జరిపారు. ఆసుపత్రి బాధ్యుల నుంచి నగదు రూపంలో నష్టపరిహారం ఇప్పించినట్లు తెలిసింది. ఈ సంఘటన శనివారం ఉదయం పట్టణంలోని ప్రజలకు తెలియడంతో ఎందరి ప్రాణాలకు కరెన్సీ నోట్లతో వెల కడతారో నన్న ఆందోళన వ్యక్తం చేశారు. కొద్ది నెలల కాలంలోనే వైద్యుల నిర్లక్ష్యానికి బలైన వారి సంఖ్య మూడుకు చేరిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ పట్టాలు పొంది అర కోర నైపుణ్యంతో సూపర్ స్పెషాలిటీ స్థాయిలో ఆసుపత్రులను ప్రారంభించి రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులను రక్షించడం వెనుక ఉన్న రాజకీయ పక్షాల, పోలీసుల పాత్ర పై ప్రజల్లో నిరసన వ్యక్తం అవుతుంది. సిజేరియన్ లాంటి సాధారణ వైద్యం చేయటం రాని వైద్యురాలని కాపాడే వారిపట్ల ఆగ్రహం వ్యక్తం అవుతుంది.

# కుల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ పోరాడాలి

- ◆ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి

**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 28 :** కుల నిర్మూలన ప్రతి ఒక్కరూ పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించిన అనంతరం నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన సమావేశంలో గోకినేపల్లి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే స్థాపించిన సత్యశోధక సంస్థలు ఏర్పడి 151 సంవత్సరాలు పూర్తయింది అన్నారు. సందర్భంగా కుల నిర్మూలకై పోరాటం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ఈ కార్యక్రమాలు చేపట్టేమన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్రలోని పూణేలో 1873 సెప్టెంబర్ 24 స్థాపించిన సాంఘిక సంస్కరణ సమాజం కోసం అట్టడుగువర్గాల వారికి శూద్రులకు, దళితులకు ముఖ్యంగా మహిళలకు విద్యా సాంఘిక హక్కులు రాజకీయ చైతన్యం కలిగించడమే ప్రధాన ఉద్దేశం గా నెలకొల్పారన్నారు.ఈ సమాజం యొక్క ముఖ్య ఉద్దేశం జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి మహిళా సమాజానికి విద్య ద్వారానే విజ్ఞానం వస్తుందని వారికోసం పాఠశాల ఏర్పాటు చేసి నిరంతరం కృషి చేసిన మహనీయులు ఉన్నారు. అణగారిన వర్గాలకు ఆశకిరణంగా సమాజాభివృద్ధి కోసం కృషి చేసిన వారి త్యాగాల బాటలో మనమంతా పోరాటం నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందనీ గోకనేపల్లి అన్నారు. నేడు దేశం లో కుల, మతవిద్వేషాలు ను బి జె పి ప్రభుత్వం పెంచి పోషిస్తుందన్నారు. ముస్లింస్ పై క్రిస్టియన్స్ పై దాడులు నిరంతరం కొనసాగిస్తున్నదన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని దేశ ప్రజలపై రుద్దటం కోసం తీవ్రమైన కృషి చేస్తోందన్నారు. అందుకే సంస్కరణ వాదులు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కోర్స వెంకటేష్, ఒగ్గు నాగిరెడ్డి దుంప రాఘవులు,కందిమల్ల ప్రసాదు,పాండ్ల దుర్గా,హనుమంతరావు,బెతి దుర్గ, తదితరులు పాల్గొన్నారు





# పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి

**పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. ప్రకాశ్ రెడ్డి**

**ఖమ్మం ఖిల్లా రోప్‌వే ప్రతిపాదనల రూపకల్పన**

**జాఫర్ బావిని కలెక్టర్‌తో కలిసి పరిశీలించిన పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి**







**ఖమ్మం, నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 28:** ఖమ్మం ఖిల్లా పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేయనున్న రోప్ వే జాఫర్ బావితో ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రతిపాదన స్థలాన్ని, జాఫర్ బావిని పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు అనువుగా ఉండే ప్రాంతంపై చర్చించారు. ఎక్విప్మెంట్, ఖమ్మం ఖిల్లా కు రావడానికి రోడ్డు అనుకూలత, పార్కింగ్, టాయిలెట్స్ ఏర్పాటుపై స్థలం లభ్యత పై ఎం.డి. చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇళ్లపై నుండి వెళ్లే విధంగా కాకుండా ఓపెన్ ప్లేస్ నుండి రోప్ వే ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని తెలిపారు. అంతకుముందు జాఫర్ బావిని, బావి వైపు జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత ప్రయాణంలో నేటి మెగా జాబ్ మేళా

# తొలి అడుగు మాత్రమే

- స్థానిక ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన
- మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్
- వైఫల్యం పొందటం పట్ల యువత భయం వదిలివేయాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, నవభూమి బ్యూరో, సెప్టెంబరు28:** యువత ప్రయాణంలో నేటి మెగా జాబ్ మేళా తొలి అడుగు మాత్రమేనని, ఈ రోజు వచ్చే ఉద్యోగం చేస్తూ జీవితంలో మరింత ఉన్నత స్థితికి చేరుకునేందుకు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం స్థానిక ఎస్.ఆర్ అండ్ బి.జీ.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 18 కంపెనీలకు పైగా పాల్గొంటూ నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. సుమారు 1500 వరకు నిరుద్యోగులు మెగా జాబ్ మేళాలో పాల్గొనేందుకు వచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు కలెక్టర్ ఆఫర్ లెటర్ లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, చదువు పూర్తి చేసుకొని ఉద్యోగాల వేటలో ఉన్న యువకుల ప్రయాణంలో నేడు జరిగే జాబ్ మేళా మొదటి అడుగు మాత్రమే కావాలని అన్నారు. మనల్ని మనం ఎప్పుడూ తక్కువగా అంచనా వేసుకోవద్దని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్క యువతి/యువకుడు ఆకాశమంత సాధించే అవకాశం ఉంటుందని, మనం దృష్టి ఎంత పెడితే అంత సాధిస్తామని అన్నారు. జీవితంలో మనం ముందు చిన్న ఉద్యోగంతో ప్రారంభించిన తర్వాత ఎదిగేందుకు గల అవకాశాలను సృష్టించుకుని జీవితంలో ఎదగాలని కలెక్టర్ సూచించారు. యువత పెద్ద లక్ష్యాలను నిర్దేశించించు కోవాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. మన లక్ష్య సాధనలో అనేక సార్లు మనం వైఫల్యం చెందవచ్చని, వాటికి నిరుత్సాహ పడకుండా మళ్ళీ ప్రయత్నించాలని అన్నారు. వైఫల్యం పొందటం పట్ల యువత భయం వదిలి వేయాలని కలెక్టర్ తెలిపారు. అమెరికా దేశ అధ్యక్షుడిగా ఎన్నికై మంచి సేవలు అందించి చరిత్రలో శాశ్వతంగా స్థానం పొందిన అబ్రహం లింకన్ అనేక సార్లు వైఫల్యం పొందారని, అటువంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ యువతకు సూచించారు. పోటీ పరీక్షల్లో పాల్గొనే పిల్లలకు గ్రంథాలయంలో అవసరమైన పుస్తకాల ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఉపాధి అధికారి రవీందర్, జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి, ఎస్.ఆర్.%డ%బి.జీ.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల, ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ లు శ్రీనివాస్, రామకృష్ణ లు, జూనియర్ ఉపాధి అధికారి నిర్మల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# డీలర్లు ప్రభుత్వ నిబంధనలు విధిగా పాటించాలి

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 28:** డీలర్లు విధిగా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి ఎరువులు, క్రిమిసంహారక మందులు విక్రయాలు జరుపాలని వ్యవసాయ శాఖ మహబూబాబాద్ డివిజన్ సహాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాస్ సూచించారు. శని వారం గార్ల సొసైటీ ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆమోదం పొందిన డీలర్లు, ప్రభుత్వ గోడౌన్ నిర్వాహకులు ఎరువుల నిల్వలు ఎల్లవేళలా రిజిస్టర్ లో నమోదు చేయడం తో పాటు కొనుగోలు చేసిన రైతుల సంతకం తీసుకొని రశీదు ఇవ్వాలని, నిభందనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు మోతాదు కు మించి పంటలకు ఎరువులు, క్రిమిసంహారక వాడొద్దని, వ్యవసాయ శాఖాధికారుల సలహాలు సూచనలు పాటించి పంట లను సాగు చేయాలని రైతులకు ఆయన సూచించారు. ఈ తనిఖీ ఏఈఓ రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# విహార యాత్రలతో విజ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

**జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి**

**ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులతో పులిగుండాల అభయారణ్యం విహార యాత్రలో పాల్గొన్న జిల్లా టూరిజం అధికారి**







**ఖమ్మం,నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 28:** విహార యాత్రలతో విజ్ఞానం తోపాటు, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి అన్నారు. ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులతో జిల్లాలోని పులిగుండాల అభయారణ్యం విహార యాత్రలో టూరిజం అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టూరిజం అధికారి మాట్లాడుతూ, ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని, పచ్చని కొండలు, చిక్కని అటవీ ప్రాంతం, ఆహ్లాదకరమైన వాతావరణానికి తోడు పక్షుల కిలకిలరావాలతో సందడిగా వుండే పులిగుండాల ప్రాజెక్టు సందర్శనగా విహార యాత్ర శనివారం చేపట్టినట్లు తెలిపారు. పెనుబల్లి మండలం బ్రాహ్మళకుంట గ్రామ సమీపాన అటవీ ప్రాంతంలో గిరిజన రైతుల భూములు సాగు అవసరాల నిమిత్తం కొండల నడుమ పులిగుండాల సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని, పులిగుండాల ప్రత్యేకతల గురించి విద్యార్థినులకు వివరించారు.

ఈ ప్రాజెక్టు కొండల నడుమ అటవీ ప్రాంతంలో ఉండడంతో సాగునీటి అవసరాలు తీరుస్తూనే, పర్యాటక కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతుందని పర్యాటక అధికారి తెలిపారు. విహార యాత్రలో ఎంతసేపు చూసినా తనివితీరని ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, విద్యార్థినులు ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి, ఎన్ఎస్ఎస్ పిఓ జి. కుమార స్వామి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్యామలాదేవి, శైలజ, గాయత్రి, సింధు, ఫారెస్ట్ బీట్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలుకు ప్రణాళిక

# బద్ధంగా చర్యలు

- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్
- 5 సిసిఐ కేంద్రాలు, 10 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు
- పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన
- పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్






**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి,సెప్టెంబర్28:** పత్తి పంటను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. వానాకాలం 2024-25 సీజన్ పత్తికొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్‌లి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 1,99,700 ఎకరాలలో పంట వేయడం జరిగిందని, 1,79,730 మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని అంచనాతో పత్తి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ఖమ్మం జిల్లాలో 5 సిసిఐ కేంద్రాలు, 10 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పొడవు పింజ రకం పత్తి పంట క్వింటాల్ కి 7521 రూపాయలు, మధ్య పింజ రకానికి 7121 రూపాయల మద్దతు ధర ప్రకటించామని, అక్టోబర్ రెండవ వారం నుంచి పత్తి పంట కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, పత్తి పంట కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, టాయిలెట్, అవసరమైన పరికరాలు, మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు తాము పండించిన పత్తి పంట తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండే విధంగా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, పత్తి పంట తేమ శాతంపై కరపత్రాలు, మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరైన ధర కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, లీగల్ మెట్రాలజీ అధికారి ఎస్. విజయబాబు, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి. అజయ్ కుమార్, విద్యుత్ శాఖ అధికారి సతీష్, సిసిఐ అధికారులు సతీష్, అవినాష్, యు.డి. తయాడే, జిన్నింగ్ మిల్లుల ప్రొప్రైటర్లు, కాటన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పి. ప్రవీణ్ కుమార్, మోహిసిన్ సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

# ఏనుకూరులో ప్రైవేటు ఆసుపత్రి మూసివేత

**ఏనుకూరు, నవభూమి,సెప్టెంబర్ 28:** ఎలాంటి అనుమతులు లేకుండా రోగులకు ఇష్టం వచ్చిన రీతిలో వైద్యం చేస్తూ రకరకాల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏన్కూర్‌లోని గాయత్రి క్లినిక్‌ను శనివారం మండల వైద్యాధికారులు తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రికి తాళం వేశారు . గత కొన్ని నెలలుగా బట్టతలపై వెంట్రుకలు మొలిపిస్తానంటూ దందా నడుపుతున్నట్లు వస్తున్న వార్తలపై ఎట్టకేలకు జిల్లా అధికారులు స్పందించారు. ఈ మేరకు జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు స్థానిక మండల వైద్యాధికారి రాములు శ్రీ గాయత్రి క్లినిక్ ను తనిఖీలు నిర్వహించి ఆసుపత్రిలో ఉన్న జుట్టుకు రాసేటువంటి ఆయిల్ డబ్బాలు, షాంపూలు పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి యజమాని కొలిశెట్టి నరేష్‌కు నోటీసులు అందజేసి తాత్కాలికంగా క్లినిక్ నడపకుండా వైద్య సిబ్బంది తాళం వేశారు. ఆసుపత్రి తనిఖీ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆయన తెలిపారు.





# టిఎస్ జెన్కోలో పని చేస్తున్న సిబ్బందికి ప్రొడక్షన్ ఇన్సెంటివ్ దసరాకు ఇవ్వాలి

## 1535 యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎంఏ వజీర్



**పాల్వంచ సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** టిఎస్ జెన్కో లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మిక, ఆర్టీజన్ సిబ్బంది కు 2024 – 25 సంవత్సరానికి సంబందించిన ప్రొడక్షన్ ఇన్సెంటివ్ ను దసరా కు చెల్లించే విదంగా చూడాలని జెన్కో డైరెక్టర్ (హెచ్ఆర్) అజయ్ కు హైదరాబాద్ లోని విద్యుత్ సౌదా లో గల అయన ఛాంబర్ లో శనివారం కలిసి వినతి పత్రం అందచేసినట్లు 1535 యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎంఏ వజీర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ప్రతి సంవత్సరం టిఎస్ జెన్కో లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మిక, ఆర్టీజన్ సిబ్బందికి 15 రోజుల జీతాన్ని ప్రొడక్షన్ ఇన్సెంటివ్ గా దసరా పండుగకు అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ జెన్కో విద్యుత్ సంస్థ లో ఉద్యోగ, కార్మిక, ఆర్టీజన్ సిబ్బంది మూడు షిఫ్ట్ ల పద్దతి ద్వారా, మరి కొంత మంది జనరల్ షిఫ్ట్ ల పద్దతిలో నిరంతరం విద్యుత్ ఉత్పత్తి కోసం కష్ట పడి పనిచేస్తున్నాని తెలిపారు. దేశం లోనే తెలంగాణ జెన్కో అధిక పిఎల్ఎఫ్ సాధించుటలో ముందు వరుసలో ఉందని అన్నారు. అందుకు జెన్కో లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మిక, ఆర్టీజన్ సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. ఇలాంటి తరుణం లో ఉద్యోగ, కార్మిక, ఆర్టీజన్ సిబ్బంది లో నూతన ఉత్సాహం నింపేందుకు, మరింత కష్ట పడి పనిచేసేందుకు వారికి ప్రొడక్షన్ ఇన్సెంటివ్ చెల్లించే విదంగా చూడాలన్నారు. టిఎస్ జెన్కో లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మిక, ఆర్టీజన్ సిబ్బంది అంతా దసరా పండుగకు ఇచ్చే ప్రొడక్షన్ ఇన్సెంటివ్ కోసం ఆశ తో ఎదురు చూస్తున్నారని వజీర్ తెలిపారు. దసరా పండుగ కు ముందే ప్రొడక్షన్ ఇన్సెంటివ్ ఇచ్చే విదంగా చూడాలని జెన్కో డైరెక్టర్ (హెచ్ఆర్) అజయ్ ను కోరినట్లు వజీర్ తెలిపారు. జెన్కో డైరెక్టర్ (హెచ్ఆర్) ను కలిసిన వారిలో సెంట్రల్ కమిటీ సెక్రటరీ డి రాధాకృష్ణ ఉన్నారు.

# పాల్వంచలో 3 లక్షల 50 వేల విలువ చేసే గంజాయి పట్టి వేత

**పాల్వంచ సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** సుమారు మూడు లక్షల యాభై వేల విలువ చేసే నిషేధిత గంజాయిని పట్టణ అదనపు ఎస్సై రాఘవయ్య శనివారం పట్టుకున్నారు. ఇందుకు సంబందించిన వివరాలు...పట్టణ పరిధి లోని ఇంద్ర కాలనీ వద్ద గల జిసిసి గోడౌన్ ల సమీపంలో పట్టణ అదనపు ఎస్సై రాఘవయ్య శనివారం తన సిబ్బంది తో వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు మైనర్లు స్కూటీ పై అనుమానస్పదంగా వెలుతూ కనబడ్డారు. వారిని ఆపి స్కూటీ ని తనఖీ చేయగా అందులో సుమారు 14 కేజీల గంజాయి ఉన్నట్టు గమనించారు. ఇద్దరు మెనర్ లను అదుపులో తీసుకొని విచారించగా ఒరిస్సా నుండి విజయవాడ కు గంజాయిని తరలిస్తున్నట్లు అంగీకరించారని అదనపు ఎస్సై రాఘవయ్య వివరించారు.ఇద్దరు మెనర్ లను అదుపు లోకి తీసుకొని, స్కూటీ ని స్వాదీనం చేసుకున్నట్టు అయన తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు మూడు లక్షల యాభై వేలు ఉంటుందని అంచనా వేసిన పోలీసులు.



## కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి

# కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

◆ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా

**పాల్వంచ సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, నాన్ గవర్నమెంట్ వర్కర్లుగా వివిధ ప్రభుత్వ విభాగాలలో, ప్రభుత్వ స్కీముల్లో, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేసి, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచడంలోనూ, చట్టబద్ధమైన హక్కులు కల్పించడంలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి అధ్యక్షతవహింరు. దర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ జె రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నాన్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ గా స్థానిక సంస్థల కింద పనిచేస్తున్న గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. ఐ టి సి, సింగరేణి తదితర పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ పరిశ్రమల కార్మికుల జీతాలు పెంచకుండా, ఉన్న జీతాలను తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అసంబద్ధమైన జీవో లను జారీ చేస్తుందని సిఐటియు విమర్శించింది. షెడ్యూల్డ్ పరిశ్రమల కార్మికులకు కనీస వేతనం 26వేలుగా నిర్ణయించి, కొత్త జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్స్ లో పనిచేస్తున్న ఔట్ సర్సింగ్ కార్మికులకు సకాలంలో జీతాలు రావట్లేదని, చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు కావడం లేదని, అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు కార్మిక సమస్యలపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు అందజేయాలని ఎ జె రమేష్ డిమాండ్ చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యం తదితర కీలకమైన అంశాల పట్ల పది నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని రమేష్ విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామిక జిల్లా అని, ఈ జిల్లాలో వేలాది మంది కార్మికులు ఈఎస్ఐ కార్డులు లబ్ధిదారులుగా ఉన్నారని కానీ ప్రభుత్వం జిల్లాలో ఈఎస్ఐ హాస్పటల్ ఏర్పాటు చేయడంలో తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తుందని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, కార్మిక సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మణుగూరు మున్సిపాలిటీలో కార్మికులకు రావాల్సిన 31నెలల ఏరియర్స్ వెంటనే







చెల్లించాలని, అశ్వరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో కార్మికులందరికీ సమానంగా 9,500 జీతం వేయాలని, 21 మంది కార్మికులకు 8,500 జీతం మాత్రమే వేస్తున్నారని దీని సరిచేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు. సమస్యలన్నింటినీ సానుకూలంగా విన్న జిల్లా కలెక్టర్ వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రమేష్ తెలిపారు.

ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు భూక్య, తాళ్లూరి కృష్ణ, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కేసు పాక నరసింహ, ఐ టి సి పి ఎస్ పి డి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకట్ రెడ్డి, పాషా, మున్సిపల్ వర్కర్ నాయకులు నాగేశ్వరరావు ప్రభుత్వ హాస్పటల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమణ, సిఐటియు నాయకులు అజయ్ కుమార్, రాయల రాములు, సుధాకర్, బత్తుల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలను భయాందోళనలకు గురి చేయటానికే

◆ పొంగులేటి శ్రీనన్న పై ఈడి దాడులు

◆ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** తెలంగాణా లోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజామోద కార్యక్రమాలను చూసి ఓర్వలేని కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై ఎన్ఫోర్స్మెంట్ దాడులు చేయిస్తున్నదని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పొంగులేటి పై ఈడి దాడులను నిరసిస్తూ శనివారం పాల్వంచలోని పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ముక్త కంఠంతో శ్రీనన్న పై దాడులను ఖండించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బీజేపి ప్రభుత్వానికి ప్రతిపక్షాల ముఖ్యనాయకులపై దాడులు చేయించి, లొంగదీసుకోవాలని ప్రయత్నించడం పరిపాటి అయిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా పొంగులేటి పై దాడులు చేయించి, ఏమి చేయలేక భంగపడ్డారన్నారు. దేశంలో నానాటికీ బీజేపి ప్రభుత్వం పై వ్యతిరేకత వ్యక్తం అవుతున్న సందర్భంలో ప్రతిపక్షాల ముఖ్య నాయకులపై ఈడి, ఐటి దాడులను చేయిస్తుందన్నారు. దాడులతో కాంగ్రెస్ నేతలను భయపెట్టలేరన్నారు. రాష్ట్రంలో రోజురోజుకూ పొంగులేటి ప్రజాధరణ ఎక్కువైందని, ఆయనకున్న ఆదరణను ఏ శక్తీ అడ్డుకోలేదన్నారు. ఇప్పటికైనా బీజేపి ప్రభుత్వం పొంగులేటి పై, కాంగ్రెస్ నాయకులపై చేయిస్తున్న దాడులను నిలిపివేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళనలు చేపడతామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, లేబర్ సెల్ అధ్యక్షులు సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, దొప్పలపూడి సురేష్బాబు, వై. వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, నల్లమల్ల సత్యం, చాంద్ పాషా, పి నరహరి, కాపా శ్రీను, వాసుమల్ల సుందర్ రావు, పాబోలు నాగేశ్వరరావు, చింతా నాగరాజు, పులి సత్యనారాయణ, చౌగాని పాపారావు, పైడిపల్లి మహేష్, సూర్యకిరణ్, ధారసోత్ ఉపేందర్, బాషా, వై మల్లికార్జున్, బానోత్ బాలాజీ నాయక్, జీవన్ రెడ్డి, గంధం నరసింహారావు, అజ్మీరా రమేష్, భూక్యా ప్రసాద్, సామా వెంకటరెడ్డి, పెంట్ల రాంరెడ్డి, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, శిరసాని రమణ, పుట్టి వెంకటేశ్వర్లు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# భగత్ సింగ్‌కు భారత రత్న ప్రకటించాలి

## మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకుందాం

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు




**పాల్వంచ సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** బ్రిటీష్ పరాయి పాలకుల నుంచి భరతమాత విముక్తి కోసం నూనూగు మీసాలతో ఉరికొయ్యని ముద్దాడిన షహిద్ భగత్ సింగ్ కు భారత రత్న అవార్డును ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం కోసం ఈ దేశ ప్రజలను, యువతను ఏకం చేసి స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు తీసుకొని వెళ్లటంలో కీలక పాత్ర పోషించిన భగత్ సింగ్ కు భారత రత్న అవార్డు ప్రకటించకుండా పాలకులు ఆయన పోరాటపటిమను అవమానిస్తున్నారని అన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వ దేశంగా మారిందన్నారు. పదిశాతం మంది ధనికులు, తొంబై శాతం మంది దరిద్రులూ ఈ దేశంలో ఉన్నా కూడా ఆర్థిక స్థితిగతుల్లో ప్రపంచానికే మార్గ దర్శకం మన దేశం ఉన్నట్లు పాలకులు ప్రపంచానికి చూపటం దౌర్భాగ్యం అన్నారు. దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసి, ప్రాణాలను సైతం అర్పించిన వీర కిషోరం షహిద్ భగత్ సింగ్ స్ఫూర్తిగా ఈ దేశం లౌకిక వ్యవస్థను కాపాడుకోవడం కోసం, మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలని కోరారు. అమరుల ఆశయాలు ముందుకు తీసుకు వెళుతూ వారు కలలు కన్న దేశాన్ని నిర్మించినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, దుర్గిరాల సుధాకర్, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాసరావు, జకరయ్య, సత్యనారాయణ, వర్క అజిత్, గంధం నరసింహారావు, వైఎస్ గిరి, లాల్ పాషా, సైదమ్మ, వీరన్న, కరీం, అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో బాధితులకు రూ.73 లక్షల చెక్కు అందజేత


**కొత్తగూడెం సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం జాతీయ లోకదాలత్ లో ప్రమాద బాధితురాలికి రు.73, 14,871 చెక్కు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ ఇన్సూరెన్స్ పంజాగుట్ట బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్ ఎనమరెడ్డి మోహన నుండి ప్రమాదంలో చనిపోయిన రవికుమార్ భార్య వినోద వారి పిల్లలకు చెక్కును అందజేశారు. లిలిప్రమాద నేపథ్యము : 2022 ఫిబ్రవరి 14న తెల్లవారుజామున బానోత్ రవికుమార్ పాల్వంచ నుండి విధి నిర్వహణ పూర్తి చేసుకొని చుంచుపల్లి (మ) 3 ఇంక్లైన్ తండా నివాస గృహానికి వెళుతుండగా నవభారత్ వెంకటేశ్వర గుడి వద్దకు రాగా పాల్వంచ నుండి కొత్తగూడెం వైపు అతివేగంగా అజాగ్రత్తగా వస్తున్న కారు రవికుమార్ మోటార్ సైకిల్ కు వెనుక నుండి డాష్ ఇవ్వగా రోడ్డుపై పడిపోయిన అతనికి తలకు బలమైన గాయాలు తగలగా ఆసుపత్రికి వెళ్ళగా కోమా లోకి వెళ్ళాడు, కొంతకాలం తరువాత చనిపోయాడు. అతని భార్య వినోద కూతుళ్ళ తల్లి తరఫున న్యాయవాదులు బాగ%శీ% మాధవరావు, బానోతు దేవదాసులు కొత్తగూడెం కోర్టులో మోటార్ యాక్సిడెంట్ కేసు వేసి, డిగ్రీ కాబడి, ఎస్బిఐ డిప్యూటీ మేనేజర్ మోహన ద్వారా రు.73, 14,871 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ( ఖమ్మం నుండి ఇన్సూరెన్స్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, గురజాల సీతారామారావు), శెట్టిపల్లి వెంకట రామారావు, అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా

# సన్మానించిన టియుఎఫ్

◆ పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్







**పాల్వంచ సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** టియుఎఫ్ ఆరవ ఆవిర్భావ దినోత్సవాన్ని హైదరాబాద్ లోగల హరిహర కళాభవన్ లో శనివారం ఘనంగా నిర్వహించి నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ ఎండి మంజూరు తెలిపారు. ఈ సందర్భంగా టియుఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమకారులను ఘనంగా సన్మానించారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ ఎండి మంజూరు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమానికి అధిక సంఖ్య లో జిల్లా ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యమకారుల పక్షాన మంత్రి పొన్నం ను ఘనంగా సన్మానించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను కచ్చితంగా ప్రభుత్వం ఆదుకుంటుందని, వారి కోసం స్వయంగా పోరాడుతామని, ఉద్యమకారుల హక్కుల సాధించే వరకు విశ్రమించమని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తానే స్వయంగా ఉద్యమకారుడిని కాబట్టి, ఉద్యమకారుల సంక్షేమ బాధ్యత తానే తీసుకుంటున్న అని మంత్రి ప్రకటించి, టియుఎఫ్ సభ్యత్వం తీసుకున్నారని, ఏ ఉద్యమకారుడికి సమస్య వచ్చిన తన వద్దకు రావాలని కోరి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదండరాం, విమలక్క, కపిలవాయి దిలీప్ కుమార్, వెన్నెల (గద్దర్ కూతురు) తో పాటు టియుఎఫ్ జిల్లా నాయకులు మసూద్, నవతన్, బుడగం నాగేశ్వరరావు, బండి రాజు గౌడ్, ఇజ్జగాని రవి గౌడ్, ఇమ్రాన్, ముత్తయ్య, పార్వతి, మౌలానా,గడ్డి లక్ష్మి, ఏలియా, తొలి ఉద్యమకారులు మాథ్యూస్ (బృందం), బొల్లం భాస్కర్, ప్రవీణ్ నాయక్, తాళ్లూరి సత్యనారాయణ, మురళీకృష్ణ, మౌలాలి, సురేష్ నాయక్, రాజేష్, రాజ్ కుమార్, సంపత్, కళ్యాణ్, మారపంకు రామారావు, పూనెం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# షాపింగ్ మాల్ నిర్మించండి



**కొత్తగూడెం (భద్రాచలం) సెప్టెంబర్ 28** భద్రాచలంలో ప్రభుత్వానికి సంబంధించిన భూములలో నిర్మాణం చేపట్టి సగంలో ఆగిపోయి అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తిస్థాయిలో నిర్మించి వినియోగంలోకి తీసుకువస్తే గ్రామపంచాయతీకి అద్దెరూపంలో ఆర్థికంగా ఆదాయం చేకూరుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని యూబీ రోడ్ లో ఉన్న భవన నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా వదిలివేయడంతో ఆ భవనాన్ని ఆయన పరిశీలించి షాపింగ్ మాల్ నిర్మాణం చేపట్టి భద్రాచలంకు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వస్తారని వారికి అవసరమయ్యే సరసమైన ధరలకు దొరికే సామానులు అందుబాటులో ఉంచితే తప్పనిసరిగా భక్తులు కొనుగోలు చేస్తారని, అటువంటి షాపింగ్ మాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయించాలని ఆయన అన్నారు. అనంతరం గోదావరి వరదల సమయంలో భద్రాచలం పట్టణంలో చర్ల రోడ్ లోని సైడ్ డ్రైన్ వాల్ మరియు జగదీష్ కాలనీలోని సైడ్ డ్రైన్ వాల్ తెగిపోయి నీరు పరిసర ప్రాంతాలలోకి రావడం వలన ప్రజల ఇబ్బందులు పడుతున్నందున సైడ్ డ్రైన్ వాల్ కొత్తగా నిర్మించడానికి పంచాయతీ రాజ్ ఇంజనీర్లతో ఎస్టిమేట్ వేసి ప్రతిపాదనలు తయారుచేసి తనకు సమర్పించాలని భద్రాచలం ఈవో కు ఆదేశించారు. అలాగే స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు జరుగుతున్నందున గ్రామపంచాయతీ సఫాయి వర్కర్లు, శానిటేషన్ సిబ్బంది, తప్పనిసరిగా పరిశుభ్రత విషయంలో జాగ్రత్త వహించి భద్రాచలం పట్టణాన్ని వార్డులు వీధులను శుభ్రంగా ఉండేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ మరియు సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సత్వర న్యాయానికై లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



**కొత్తగూడెం సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** ప్రస్తుత సమాజంలో రాజీ మార్గమే మార్గదర్శకమని సత్వర న్యాయం కొరకై లోక్ అదాలత్ ను ఏర్పాటు చేయడం జరిగినది తెలిపారు. ఇటువంటి రాజీమార్గంలో నడిచినవారే సమాజానికి మార్గదర్శకులని వారు అభినందనీయులు అని అన్నారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించింది. ఎస్బిఐ బ్యాంకు, భద్రాద్రి కొత్తగూడెం వారి సౌజన్యంతో కక్షిదారులకు పులిహోర మరియు మంచినీటి సౌకర్యం ను కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి, మెజిస్ట్రేట్లు బి. రామారావు, సాయి శ్రీ, శివ నాయక్, న్యాయవాదులు, బ్యాంక్ మేనేజర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ బాల బాలికలకు డివిజన్ లెవెల్ క్రీడల సెలక్షన్

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

**కొత్తగూడెం సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల,వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు జూనియర్, సీనియర్ బాల బాలికలకు డివిజన్ లెవెల్ క్రీడల సెలక్షన్ నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు జూనియర్స్ లలో బాల బాలికలు 14 సంవత్సరాల లోపు వయసు ఉండి, ఎనిమిదో తరగతి చదువుతూ ఉండాలని, పుట్టినరోజు సర్టిఫికెట్ 2011 సంవత్సరము కలిగి ఉండాలని, సీనియర్స్ బాలబాలికలు 17 సంవత్సరాల లోపు వయసు ఉండి 2008 డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ ఉండాలని ఆయన అన్నారు. ఈనెల 29న బాలికలకు, 30వ తేదీన బాలురకు డివిజన్ లెవెల్ ఎంపికలు చేయడం జరుగుతుందని, ఈ ఎంపికలకు ప్రతిభ కలిగిన విద్యార్థిని, విద్యార్థులను ప్రతి పాఠశాల నుండి 15 మంది విద్యార్థులు మాత్రమే రావాలని, డివిజన్ లెవెల్ ఎంపికలకు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని, డివిజన్ లెవెల్ ఎంపికలకు ఏ డివిజన్ వారు ఆ డివిజన్లో ఉదయం 9 గంటలకు రిపోర్టు చేయాలని ఆయన అన్నారు. ఏ ఎస్ ఓ లు ఎవరి పరిధిలో వారు ప్రతి పాఠశాల నుండి విద్యార్థులు డివిజన్ లేవల్ ఎంపికకు పాల్గొనే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులకు, కోచులకు తెలియజేసి తప్పనిసరిగా డివిజన్ లెవెల్ ఎంపికలలో పాల్గొనే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఇల్లందు డివిజన్ కు బుగ్గ వెంకటేశ్వర్లు, రాంబాబు, దుమ్ముగూడెం డివిజన్ కు నాగేశ్వరరావు, వసంత్, పాల్వంచ డివిజన్ కు సుబ్రహ్మణ్యం, వెంకటనారాయణ, మణుగూరు డివిజన్ కు కల్తీ వెంకటేశ్వర్లు, దమ్మపేట డివిజన్ కు సున్నం రామారావు, నాగేష్ ఇన్చార్జులుగా వ్యవహరిస్తారని ఆయన అన్నారు. సంబంధిత హెచ్ఎంలు, వార్డెన్లు, తప్పనిసరిగా డివిజన్ లెవెల్ క్రీడలలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనే విధంగా చొరవ చూపాలని ఆయన అన్నారు.



### బస్తి రహదారుల నిర్మాణంపై

# ప్రత్యేక దృష్టి సారించాం

- బైపాస్-హెడ్డాఫీసు రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం
- మున్సిపల్‌కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రక్రియ మొదలైంది
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**కొత్తగూడెం సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో బస్తి రహదారుల నిర్మాణంపై ప్రత్యేక ద్రుష్టి సారించి ప్రజల రహదారి కష్టాలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. పట్టణంలోని 3, 4, 23, 32, 33, 34వార్డుల్లో రూ. 4.50కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సిసి, బిటి రోడ్లు, పార్కుల అభివృద్ధి పనులకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు. సింగరేణి హెడ్డాఫీసు, మహిళా కళాశాల సెంటర్ నుంచి పాత కొత్తగూడెం మీదుగా బైపాస్ రోడ్డు వరకు రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణపనులు పాతకొత్తగూడెంలో శంకుస్థాపన చేసిన అనంతరం అయన మాట్లాడారు. మహిళా కళాశాల నుంచి బైపాస్ వరకు నిర్మించే బిటి రోడ్డుతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు ఒకింత పరిస్కారం లభిస్తుందని అన్నారు. రూ. 9.20కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిస్కారంకోసం రూ. 450 కోట్లతో రింగు రోడ్డు నిర్మాణానికి అనుమతులు లభించాయని, అదేవిధంగా పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలు, పరిసర ప్రాంతాలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకోసం ప్రభుత్వంపై వత్తిడి తెచ్చిన ఫలితంగా అధికార యంత్రాంగం అందుకు సంబందించిన ప్రక్రియ ప్రారంభించిందని తెలిపారు. వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ తరహాలో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను మహానగరాలుగా తీర్చి దిద్దేదుకు, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కొత్తగూడెం నియోజకవర్గాన్ని నిలిపేందుకు కృషి జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేర్చడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, కమిషనర్ శశాంజన్ స్వామి, తాసిల్దార్ పుల్లయ్య, ఆర్ అండ్ బి డి ఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్, ధర్మరాజు, బండి నరసింహా, సుజాత విజయ్, పరమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, సత్యభామ, మమత, కాసుల ఉమారాణి, దుర్గాప్రసాద్, సీపీఐ నాయకులు వాసిరెడ్డి మురళి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీను, యూసుఫ్, దుర్గ, పురుషోత్తం, అజిత్, రామారావు, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా

# కాపాడుకుంటా:ఎమ్మెల్యే జారె

- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నూటికి నూరు శాతం విజయం సాధించాలి

**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబర్ 28 నవభూమి:** శ్రీ సత్యసాయి కళ్యాణ మండపం అశ్వారావుపేట, శ్రీ వినాయక ఫంక్షన్ హాల్ దమ్మపేట రెండుచోట్ల ముఖ్య కార్యకర్తల సమావేశాలను మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు మద్దిశెట్టి సత్యప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తల నుంచి ముఖ్యమైన సలహాలు సూచనలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటానని చిన్న చిన్న ఒడిదుడుకులను అధిగమించి మనమంతా కలిసికట్టుగా పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలన్నారు. త్వరలోనే మండలాల వారీగా రెండువేల మంది కార్యకర్తలతో సమావేశాలు శిక్షణ నిర్వహిస్తానని తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయ పరుస్తూ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాలలో రెండు మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# మండలంలో జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజ్ పర్యటన



**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 28:** జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ శనివారం ఎర్రుపాలెం మండలంలో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలం పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావుతో కలిసి వరద బాధితులకు సహాయం,రైతులకు జరిగిన నష్టాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్య కర్తలు ఐక్యంగా కష్టపడి పని చేయాలని సూచించారు.అనంతరం పెద్ద గోపవరం గ్రామంలో అకస్మాత్తుగా మృతి చెందిన మందా నాగేశ్వరరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.అదేవిధంగా తక్కెళ్ళపాడు గ్రామంలో మృతి చెందిన కూరపాటి తేరేజమ్మ భౌతిక ఆయన్ని గ్రామ శాఖ అధ్యక్షులు కూరపాటి నాగేశ్వరరావు, భాస్కర్ లతో కలిసి సందర్శించి నివాళుల ర్పించారు.ఈ కార్యక్రమం లో పెద్ద గోపవ రం మాజీ సర్పంచ్ ఇనపనూరి శివాజీ,మాజీ ఎంపీటీసీ కిషోర్ బాబు,లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,భాస్కర్, విష్ణు,శ్యాంబాబు,బాబ్జి, రఘు,సుధాకర్,నరసింహా రావు,కిషోర్ తదితర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యతలేని సీతారామ ప్రాజెక్ట్ వంతెన

## నాసిరకం పరికరాలతో అవస్థలు పడుతున్న ప్రజలు

## వంతెనలు కట్టడంలో ఇంజనీర్లు విఫలమవుతున్నారా.!



**బూర్గంపాడు సెప్టెంబర్ 28 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం నిత్యం రద్దీగా ఉండే జింకలగూడెం, అంజనాపురం నేషనల్ హైవేపై నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ వంతెన నిర్మణంలో అనేక లోపాలు ఉన్నట్టు స్థానికులు గుసగుసలాడుతున్నారు. సీతారామ ప్రాజెక్టు వంతెన పట్టుమని రెండు సంవత్సరాలు గడవకముందే ప్రమాద గంటికలు మోగిస్తున్నాయి. నాణ్యత ప్రమాణాలు లేని కట్టడాలను పరిశీలించాల్సిన అధికారులు ప్రేక్షకపాత్రేన? గత ప్రభుత్వం నిర్మించిన ఏ ఒక్క వంతెన కూడా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రాజెక్టులు నిర్మించినట్లు తెలుస్తోంది. వంతెనలు విఫలం అవ్వడానికి కారకులు ఎవరు? అధికారుల! ప్రభుత్వాలా! పాలకులా! ఈ పాపం ఎవరిది? ప్రజా సమస్యలు ఎవరికి పట్టవా అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సీతారామ ప్రాజెక్ట్ లోపాలపుట్టగా మారింది. నామమాత్రపు నాణ్యతలేని పరికరాలతో కాసులు నింపుకున్న కాంట్రాక్టర్ ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు సీతారామ ప్రాజెక్ట్ వంతెన పెచ్చులు ఊడిపోతున్నాయి వంతెనకు మధ్యలో నిర్మించిన ఇనుప రాడ్లు ఒక అడుగు మేర కృంగినట్టు కనపడుతుంది. కృంగిన రాడ్లను చూసి వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని వాపోతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రమాదం జరగక ముందే వంతెనకు కావలసిన మరమ్మత్తులు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.



# పత్రికా కథనాలను లెక్కచేయని అధికారులు, నాయకులు





**బూర్గంపాడు సెప్టెంబర్ 28 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో గత రెండు నెలలుగా వీధిలో లైట్ లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు. మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన సబ్ స్టేషన్ పక్కన నివాసముంటున్న కాలనీవాసులు గత రెండు నెలలుగా వీధిలైట్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీకి ఈ సమస్య తీసుకువెళ్లిన లైట్లు ఇంకా రాలేదు, అయిపోయాయి అని చెబుతున్నారు. ఈరోజు విష సర్పం ఒక గృహానికి వచ్చి అక్కడ ఉన్న వారిని భయభ్రాంతులకు గురిచేసింది. వెంటనే అక్కడ మేలుకొని ఆ విష సర్పాన్ని చంపి వేయడం జరిగింది. ఈ కాలనీలో నివాసముంటున్న మాపై ఎందుకు ఇంత వివక్షిత మా ఇండ్లపై 11కేవీ కరెంట్ వైర్లు, కరెంటు లైట్లు లేక ఎంతో ఇబ్బంది పడుతున్న ఎన్నిసార్లు చెప్పినా మమ్మల్ని పట్టించుకోవటం లేదు. దయచేసి వెంటనే సమస్యను పరిష్కరించకపోతే కలెక్టర్ దగ్గరికి వెళ్లాల్సి వస్తుంది. ప్రతిరోజు మా ప్రాణాలను అరి చేతిలో పెట్టుకొని జీవిస్తున్నాం అధికారులు, నాయకులు మాపై దృష్టి పెట్టండి లేకపోతే గ్రామపంచాయతీ ఎలక్షన్లో మేమేంటో చూపిస్తాము ప్రజలు ఇంత కష్టం లో ఉన్నప్పుడు ఏ నాయకుడు ఈ అధికారి మాపై కన్నెత్తి కూడా చూడటం లేదు ప్రాణాలు పోయినప్పుడు మా దగ్గరికి వచ్చేది

# రోడ్డు వేశారు! బ్రిడ్జి మరిచారు

**అన్నపురెడ్డిపల్లి సెప్టెంబర్ 28 నవభూమి:** రాజపురం, మర్రిగూడెం గ్రామాల మధ్య గత ప్రభుత్వంలో రెండు గ్రామాల మధ్య బీటి రోడ్డు వేశారు. సుమారు రెండు కోట్ల రూపాయలు వ్యయంతో గత నాలుగు సంవత్సరాలు క్రితం నిర్మించారు. కానీ మధ్యలో ఉన్న ఈదుల వాగుపై వంతెన నిర్మాణం ఇంత వరకు నిర్మించలేదు. వర్షాకాలం వచ్చిందంటే రైతులు పొలాల్లోకి మందులు కట్టలు వడ్ల ట్రాక్టర్ లతో వాగు దాటడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు ఎర్ర గుంట వియం బంజరు దూర ప్రయాణాలు చేయాలంటే కనీసం ఇరువై కిలోమీటర్లు అదనంగా తిరిగి వెళ్ళాలని వాపోతున్నారు. అధికారులు స్పందించి ఏంటనే వంతెన నిర్మాణం చేపట్టాలని రెండు గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.





# గడలను మర్యాదపూర్వకంగా కలిసిన జోగారావు



**కొత్తగూడెం సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** బీసీ రాష్ట్ర సాధికారిక సంఘం అధ్యక్షుడిగా నియమాతులైన మాజీ హెల్త్ డైరెక్టర్ జి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ గడల శ్రీనివాసరావు హైదరాబాద్లోనే ఆయన నివాసంలో జి.ఎస్.ఆర్ ట్రస్ట్ కోఆర్డినేటర్ మోదుగ జోగారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఆదర్శనీయుడు భగత్ సింగ్

## నవతరానికి స్ఫూర్తి ప్రదాత విప్లవీరుడు భగత్ సింగ్

**ఖమ్మం నవభూమి సెప్టెంబర్ 28:** బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారత స్వతంత్ర సంగ్రామంలో యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్ రావు , సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు పేర్కొన్నారు. స్థానిక ఖమ్మం గురువారం నాడు గిరి ప్రసాద్ భవన్లో భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా భాగం హేమంత్ రావు పోటు ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగం గా ఆంగ్లేయులపై . ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు భగత్ సింగ్ అని వారన్నారు పన్నెండేళ్ళ కే భారత జాతి విముక్తి కోసం ఉద్యమం ప్రయాణాన్ని అవ్వ పోసుకొని ని 14 ఏళ్లకే భారత స్వతంత్ర సంగ్రామం లోకి అడుగులేసి 23 ఏళ్లకే ఉరితాళ్లు ముద్దాడిన వేగుచుక్క వారన్నారు ధైర్యానికి దేశ భక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరానికి భగత్సింగ్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని వారన్నారు జూలియన్ వాలాబాగ్. దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలో సాగించాడు సహాయక నిరాకరణ. ఉద్యమంలో పాల్గొని 1926లో నవజీవన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువత ను ప్రోత్సహించాడు హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాడు అని అన్నారు నేటి విద్యార్థులు యువత ఆయన స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఆనాటి వారి త్యాగాలను కేంద్రంలో మీ బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించి అమూర్ల త్యాగాలను కించపరిచే విధంగా వక్రీకరిస్తున్నారని ధ్వజమెత్తారు మత చాందస వాద విధానాలు సామ్రాజ్య వాద దోపిడి పాలసీపై తిరుగుబాటు చేసేందుకు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఇంట్లో ఒక భగత్ సింగే అంతరాల వ్యవస్థను ధ్వంసం చేస్తూ సమాజ మార్పు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ జానిమియ సింగ్ నరసింహారావు సిద్ధినేని కరుణ కుమార్ రావి శివరామకృష్ణ. మేకల శ్రీనివాసరావు తాటి వెంకటేశ్వర్లు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిలు నానబాల రామకృష్ణ ఇటికాల రామకృష్ణ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదే లక్ష్మీనారాయణ సిపిఐ జిల్లా నాయకులు బోడ వీరన్న సైదా. తాటి నిర్మల.ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్. జిల్లా నాయకులు శ్రావణ్ శ్రీనాథ్ రెడ్డి ఉపేందర్ ఉపేందర్ రవి. శివ నాయక్ వంశీ మనోజ్ ప్రతాప్ రాకేష్ గణేష్ గోపి రోహిత్ జీవన్ సబీర్ తదితరులు పాల్గొన్నారు.

# విధులకు అటంక పరచిన వ్యక్తిని రిమాండ్‌కు తరలింపు

## ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

**ఖమ్మం (క్రైం), నవభూమి, సెప్టెంబర్ 28:** ఈ నెల 25న నగరంలోని పాత బస్‌స్టాండు ప్రాంతంలో సాయంత్రం డ్రంకన్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ విధులకు అటంకం పరచిన కరుగుంట్ల.శ్రీను అనే వ్యక్తి పై 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో 312 బీ ఎన్ ఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేయగా శనివారం రిమాండ్ కు తరలించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.

# కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం (క్రైం), నవభూమి, సెప్టెంబర్ 28:** బతుకమ్మ పండుగ పురస్కరించుకుని.శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి. సాంప్రదాయ వస్త్రాలు ధరించిన విద్యార్థినులు పూలతో బతుకమ్మ పేర్చి ఆడిపాడారు. ఆటపాటలతో పాఠశాల కోలాహలంగా మారాయి.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్ పర్సన్ నిషిత శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని నేటి తరం యువతకు బతుకమ్మ గురించి తెలుపవలిసిన అవసరం అందరిపైన ఉన్నదని తెలిపారు. దసరా, బతుకమ్మల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థినులు సంప్రదాయక బట్టలు ధరించి, వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు. స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.








# ముత్యాల కవచ అలంకారంతో

# భక్తులకు స్వామివారి దర్శనం



**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 28:** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు శనివారం ముత్యాల కవచలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు తెల్లవారు జామున 4:30 గంటల నుండి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతాలతో సర్వంగా అభిషేకం, సహస్రనామార్చన నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రములను ధరింపజేసి భక్తులకు దర్శనం కల్పించారు. శనివారం కావడంతో వేలాదిగా భక్తులకు స్వామివారిని దర్శించు కుని తమ మ్రొక్కులు తీర్చుకున్నారు.మహిళా భక్తులు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదిన చేశారు.స్వామివారిని దర్శించుకున్న సుమారు 400 మంది భక్తులకు అన్న దానం నిర్వహించారు. అలివేలుమంగా,పద్మావతి వెంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణం అర్చకులు కురవి సుబ్రహ్మణ్యం శాస్త్రి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించి



భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.విజయవాడ కు చెందిన దాత కుప్ప వెంకట శ్రీనివాసరావు దంపతులు అలివేలు మంగ అమ్మవారికి ముత్యాల కవచ అలంకారం తయారు చేయించి ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఆలయ పర్యవేక్ష కులు కే విజయ కుమారి, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మలకు అందించారు.దాతలకు స్వామివారి శేష వస్త్రములు,తీర్థ ప్రసాదములు అర్చకులు అందించి ఆశీర్వదించారు. ఈ ముత్యాల కవచ అలంకారానికి సుమారు రెండు లక్షల రూపాయలు వ్యయంతో తయారు చేయించినట్లు దాత కె.వి శ్రీనివాస్ రావు దంపతులు తెలిపారు. ఈకార్యక్రమంలో అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# బిసి సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ గడల



**జూలురుపాడు, సెప్టెంబర్ 28 (నవభూమి)** బి.సి.సాధికారిత రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రజారోగ్య సంచాలకులు,డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు కు ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు జోగరావు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.శనివారం హైదరాబాద్ లోని గడల నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛం అందించి,ముచ్చటించారు.ఈ సందర్భంగా జోగ రావు మాట్లాడుతూ ప్రజా సేవే ధ్యేయంగా డాక్టర్ గడల ప్రజా క్షేమం కోసం విద్యా,వైద్య, ఆరోగ్య,నిరుద్యోగ రంగాలలో యువతీ యువకులకు జాబ్ మేళా,ఆరోగ్య మేళా తో పాటు ప్రాణాపాయ స్థితిలో వున్న అనేక మంది కి ప్రాణ బిక్ష పెట్టారు. ఇటువంటి అనేక కార్య క్రమలతో ఎనలేని సేవలు అందించిన మహనీయులని కొనియాడారు.ముఖ్యంగా కరోనా మహమ్మారీ తో ప్రపంచం గడ గడ లాడుతున్న సమయంలో డి హెచ్ గా ప్రజలకు ఆరోగ్య సేవల పట్ల నిబద్ధత,అంకిత భావంతో ధైర్య,సాహసాలతో కరోనా ను తుద ముట్టించి ప్రజల ప్రాణాలు కాపాడటం లో రోజువారీగా ప్రజలను అప్రమత్తం చేసి జాగృత పరచి చైతన్య పరచారన్నారు.నూతనంగా చేపట్టిన బి సి సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఆ పదవిలో బహు జనుల పురోభివృద్ధి కి విశేష కృషి చేసి విజయం సాధించాలని, బి సి లను ఐక్య పరచి రాజ్యాధికారం వైపు నడిపించాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో ట్రస్ట్ సభ్యులు ఇస్రం నరసింహా రావు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మండల విద్యాశాఖ సమావేశం

**రామవరం (కొత్తగూడెం) సెప్టెంబర్ 28** నవభూమి ప్రతినిధి: కొత్తగూడెం మండలంలో గల రామవరం, కూలీ లైన్ కాంప్లెక్స్ ల పరిధిలో గల 20 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశం రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించబడింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్, విద్యాపర అకడమిక్ విషయాలను కూలంకషంగా విశ్లేషించారు. విద్యావ్యవస్థకు మూల స్తంభం ఉపాధ్యాయులే కావున విద్యారంగాభివృద్ధికై, విద్యార్థుల ఉన్నతులకై సాధ్యమయ్యే రీతుల్లో కృషి చేయాలన్నారు. ప్రస్తుతం అన్ని వివరాలు ఆన్ లైన్ లోనే కావున ప్రతిరోజు అడిగే సమాచారాన్ని వెంటనే ఆన్ లైన్ లో పంపించాలన్నారు. విద్యారంగానికి ప్రాథమిక విద్యా స్థాయి తొలి మెట్టు కావున అన్ని సామర్థ్యాలతో అందించి కృషి చేయాలన్నారు. చిన్న నిర్లక్ష్యం విద్యార్థులను వెనుకబాటుకు గురి చేస్తుందన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ రిపోర్టులు క్రమంగా పంపకపోతే జిల్లా స్థాయి నివేదికల సమర్పణ ఆలస్యమవుతోందన్నారు. ఇప్పుడు అన్ని మండలాలకు నూతన ఎంఈఓ లు వచ్చినందున వ్యవస్థ గాడిన పడుతుందన్నారు. నాస్, ఎఫ్ ఎల్ ఎన్, లిప్, ఎఫ్.ఆర్.ఎస్, ఎం డి ఎం తదితర పథకాల పట్ల, వాటి అమలుపట్ల పూర్తి శ్రద్ధ వహించాలని, ఏదైనా లోపం జరిగితే సదరు హెచ్. ఎం కారకులవుతారన్నారు. త్వరలో ఉపాధ్యాయుల సర్దుబాట్లు పూర్తవుతుందన్నారు. పాఠశాల విద్యకు రాబోవు రోజులు మంచి రోజులే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ నాగరాజశేఖర్, అకడమిక్ విషయాలను వివరించారు. ఈ ప్రత్యేక సమావేశంలో కాంప్లెక్స్ పరిధి హెచ్.ఎం లు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

